జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 01 అక్టోబర్ 2026 పేజీలు:17



## బతుకమ్మ సంబరాలతో మార్మోగిన గురుకులం

- తెలంగాణ సంస్కృతి,
సంప్రదాయాలను చాటుతూ ఘనంగా వేడుకలు
పూల బతుకమ్మలతో బాలికల సందడి..

**నడిగూడెం, సెప్టెంబర్30 ప్రజా జ్యోతి**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2లో



# క్రీడలకు అండగా నేనావత్ దేవరన్ నాయక్

- 70వ ఎస్ జిఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు భోజన సౌకర్యం.. విజేతలకు బహుమతులు
- నల్లగొండ జిల్లా ఆరు నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు
- ఆటల పోటీల నిర్వాహకులు ప్రాంతాల వారిని కాకుండా నిష్పక్షపాతంగా ఎంపైరింగ్ చేసి నిజమైన క్రీడాకారులను విజేతలుగా చేయాలని కోరిన ఎమ్మెల్యే - దేవరకొండలో స్పోర్ట్స్ అకాడమీతో పాటు ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి) :**

క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.దేవరకొండలో నిర్వహిస్తున్న 70వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎమ్మెల్యే బాలు నాయక్ కుమారుడు నేనావత్ దేవరన్ నాయక్ సహకారం అందిస్తున్నారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడంతో పాటు విజేత జట్లకు బహుమతులు అందించే బహుమతుల ధాతగా దేవరన్ నాయక్ వ్యవహరిస్తున్నారు.

మిగతా 2 లో



## వయోవృద్ధుల దినోత్సవానికి ఏర్పాట్లు..

- జిల్లా సంక్షేమ అధికారి లావణ్యకుమారి.
- ఉదయాదిత్య భవన్‌లో అక్టోబర్ 1న జిల్లా స్థాయి కార్యక్రమం..
- ముఖ్య అతిథిగా హాజర్ కానున్న.. జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్.

**నల్గొండ, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి):**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1న ఉదయం 10.30 గంటలకు ఉదయాదిత్య భవన్‌లో జిల్లా స్థాయి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లావణ్యకుమారి తెలిపారు.

మిగతా 2 లో

# క్రీడలకు అండగా నేనావత్ దేవరన్ నాయక్

మొదటిపేజీ తరువాయి













క్రీడాకారులను ప్రోత్సహించడంలో దేవరన్ నాయక్ గతంలోనూ ముందుండేవారని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆరు నియోజకవర్గాల నుంచి క్రీడాకారులు 70వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో దేవరకొండ, నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, మునుగోడు, మిర్యాలగూడ నియోజకవర్గాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారు. దేవరకొండలో స్పోర్ట్స్ అకాడమీతో పాటు ఇండోర్ స్టేడియం దేవరకొండ ప్రాంతంలో క్రీడలకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ వెల్లడించారు. అదే విధంగా దేవరకొండలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోబోతున్నామని తెలిపారు. కబడ్డీతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ తదితర ఇండోర్ క్రీడల్లో యువత శిక్షణ పొందేందుకు అవసరమైన వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రూ. 9.60 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ దేవరకొండ ప్రాంతంలో విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా రూ. 9.60 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధికి రూ. 2.50 కోట్లుదేవరకొండలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధికి రూ. 2.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చొరవతో ఈ అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చారిత్రక ప్రాధాన్యత ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మామగారు, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గారు ఇదే కళాశాలలో చదువుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కి విద్యార్థి దశతో అనుబంధం ఉన్న ఈ విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసి, నేటి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవరకొండలోనే మోటార్ వెహికిల్ రిజిస్ట్రేషన్ సేవలు ప్రజలకు పరిపాలనా సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గతంలో మోటార్ వెహికిల్ రిజిస్ట్రేషన్ వంటి పనుల కోసం దేవరకొండ ప్రాంత ప్రజలు మిర్యాలగూడకు వెళ్లాల్సి వచ్చేదని ప్రస్తుతం దేవరకొండలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు. క్రీడలకు ప్రోత్సాహం కొనసాగిస్తాం క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు, యువతకు తన కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. నేనావత్ దేవరన్ నాయక్ ఇప్పటికే పలు క్రీడా కార్యక్రమాలకు సహకరిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలకు తనవంతు సహకారం కొనసాగిస్తారని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందుతాయని ఎమ్మెల్యే అన్నారు. క్రీడాకారులకు అభినందనలు70వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు సహకరిస్తూ క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడం, విజేతలకు బహుమతులు అందించేందుకు ముందుకు వచ్చిన నేనావత్ దేవరన్ నాయక్ ని క్రీడాకారులు, నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సబ్ కలెక్టర్, ఎస్ జి ఎఫ్ నిర్వాహకులతో పాటు దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మారుపాకుల సురేష్ గౌడ్, దొండేటి మల్లారెడ్డి, కొర్ర రాంసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల దినోత్సవానికి ఏర్పాట్లు..

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఈ ఏడాది “దీర్ఘాయువు యుగం – సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థల పునరాలోచన” అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని వయోవృద్ధుల ఆయుష్షును పెంచడంతో పాటు వారి సంక్షేమానికి అవసరమైన చర్యలపై అవగాహన కల్పించనున్నారు. సీనియర్ సిటిజన్ సంఘం, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వయోవృద్ధులు హాజరై తమ సమస్యలను తెలియజేయనున్నారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వారిని సన్మానించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పేర్కొన్నారు.

# బతుకమ్మ సంబరాలతో మార్మోగిన గురుకులం

మొదటిపేజీ తరువాయి



రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి విద్యార్థినులు, ఉపాధ్యాయులు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడారు. దీంతో గురుకుల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బతుకమ్మకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడి రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్టత, ఆచార సంప్రదాయాలను విద్యార్థినులకు వివరించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఆలపించిన బతుకమ్మ పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మూగ రోధ ఆగని రవాణా

## - గోవుల అక్రమ రవాణా వెనకున్న అధికారి ఎవరు?

## - ఆదివారం వస్తే చాలు వాళ్లంతా రోడ్లపైనే



**చింతపల్లి సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)**

జిల్లాలోనే అతిపెద్ద పశువులసంతగా(అంగడి)పేరుపొందిన కొండమల్లెపల్లి నుండి హైదరాబాద్ (వదకు)అక్రమంగా తరలించే గోవులను మాత్రం నివారించలేక పోతున్నారు.ఆదివారం వస్తే చాలు వందల కొద్ది పశువులు బులోరా వాహనాల్లో అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకునే అధికారులే కరువయ్యారు.ఈ గోవుల అక్రమ రవాణాలో ఓ అధికారి కీలకపాత్ర పోసిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మూగజీవుల రోదన ఆ అధికారికి కనిపిస్తున్న కనికరం లేనట్లుగా దళారులకు అండగా ఉండి పశువుల అక్రమ రవాణాకు ఆయన అండదండలు మెండుగా ఉన్నట్లు మండల ప్రజలు విమర్శలు చేస్తున్నారు.ప్రతి ఆదివారం కొండమల్లెపల్లి పశువుల సంతకి పరిసర ప్రాంతాల నుండి వేల కొద్ది పశువులు వస్తుంటాయి.పశువుల సంతలో సగానికిపైగా దళారులు లేదా వ్యాపారులు చట్టవిరుద్ధంగా కొనుగోలు చేసి కసాయిఖానాలకు తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇందులో సగానికిపైగా అధికారిక పత్రాలు అనుమతులు లేకుండా ఆవులు,లేగదూడలను డీసీఎం మరియూ బులోరో వాహనాల్లో అక్రమంగా తరలించడంపై ప్రజలు,జంతు ప్రేమికులు మండిపడుతున్నారు.ఇందులోనే బాగంగా గోవులను తరలింపుకు సరైన యాజమాన్య పత్రాలు,పశువైద్యుని ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాల్లో తరలిస్తే వాహనాల మీద,వాటిని తరలించే వ్యక్తులపైన క్రిమినల్ కేసులు అయ్యే అవకాశం ఉంటుంది. ప్రతి ఆదివారం కొండమల్లెపల్లి పశువులసంత (అంగడి)నుండి చింతపల్లి మీదుగా మాల్ పట్టణ కేంద్రంలోని ఓ గోదాములో డంపింగ్ చేయడంతో పాటు చింతపల్లి మండల పరిసర ప్రాంతాలకు సంబంధించిన 10 నుండి 15 బులోరా వాహనాల్లో అక్రమంగా తరలించే పశువులను మాల్ కి సమీపంలో ఉన్న ఓ గ్రామంలో రైతుల పొలాల్లో ఉంచి రాత్రి వేళల్లో హైదరాబాద్ కు తరలిస్తున్నారని సమాచారం. పశువులను తరలించే బులోరా వాహనాలు చింతపల్లి మరిసర ప్రాంతాలవే కావడంతో లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ప్రతి ఆదివారం కొండమల్లెపల్లి పశువులసంత నుండి చింతపల్లి మీదుగా హైదరాబాద్ తరలించే అక్రమరవాణాకి కళ్లెం పడుతుందా లేక అక్రమార్కులకు అండగా నిలుస్తారా ఎదురు చూడాలి.

# గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

**ఆలేరు సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామపంచాయతీలో పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది బోడ మల్లేష్, ఏదు జహంగీర్ కు గ్రామ సర్పంచ్ మొగులగాని నరసయ్య శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనకరాజు, వార్డు సభ్యులు కారే రాజు, గడ్డమీది వెంకటేష్, సీనియర్ జర్నలిస్ట్ సిరిగిరి స్వామి, బుగ్గ నవీన్, సైదాపురం సురేష్,సీత శ్రీహరి, సుధ గానీ సత్తరాజయ్య, బిక్షపతి, బాబు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి

## - కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం

## - పీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఏఐసీసీ సభ్యుడు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**



వరంగల్ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది.ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన ఏఐసీసీ అధిష్టానానికి,తెలంగాణ



రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పట్టభద్రుల సమస్యలను శాసనమండలి వేదికగా బలంగా వినిపించేందుకు కృషి చేస్తానని రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి పేర్కొన్నారు.నిరుద్యోగం,ఉద్యోగ అవకాశాలు,విద్య, యువతకు సంబంధించిన అంశాలతో పాటు పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున తనకు లభించిన ఈ అవకాశాన్ని బాధ్యతగా భావిస్తున్నానని,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పట్టభద్రులతో సమన్వయంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

# జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరో నెట్వర్క్ లక్ష్యం

# స్వేరో సూర్యాపేట జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ధ్యేయంగా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన స్వేరో సంస్థలకు, తెలంగాణ స్వేరో రాష్ట్ర అధ్యక్షులు చిలక బత్తిని వీరయ్య ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి ప్రసాద్ కృష్ణ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మచ్చ నరసయ్య, బొల్లి కొండ వీరస్వామి సమక్షంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ భవన్ లో బుధవారం స్వేరో స్ సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పిడమర్తి దశరథ,ప్రధాన కార్యదర్శిగా కొండగడుపుల ఎల్లయ్య,ఉపాధ్యక్షులుగా బత్తిని సరిత, కొత్త పుల్లయ్య, అధికార ప్రతినిధి గా నకిరేకంటి వెంకన్న,కోశాధికారిగా పెరుమాళ్ళ సరిత, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రామస్వామి,సైదులు,ఎన్నుకోగా ప్రేరణ ఇన్చార్జిగా పెద్దపంగు ఉపేందర్ స్వేరో ను ఎన్నుకోవడం తోపాటు ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ గా నాగమణి, సంపత్, సతీష్, రేణుక తో పాటు పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి ప్రసాద్ కృష్ణ మాట్లాడుతూ... అక్షరం- ఆరోగ్యం- ఆర్థికం- ఆత్మగౌరవం అనే లక్ష్యాలతో జ్ఞాన సమాజ నిర్మాణానికి నూతన కమిటీ కృషి చేయాలని అన్నారు. స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ స్ఫూర్తితో మహాత్మా పూలే, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, కాన్సిరాం ల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ సీనియర్ నాయకులు లలితా రాణి, మాతంగి రాములు, కొండ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బాహ్య మూల్యాంకనం వద్దు , అంతర్గత మూల్యాంకనం ముద్దు

- పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు గడసంతల మధుసూదన్

**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

ఎస్ఏ 1, ఎస్ ఏ 2 జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనం పెట్టడం వల్ల ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుంది దీన్ని తక్షణమే రద్దు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఘనసంతల







మధుసూదన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదయం ఎఫ్ ఆర్ ఎస్ తో మొదలు ఎండిఎం ఎఫ్ ఏ వన్ బస్ లైన్ టెస్ట్ మొదలుపెట్టి అన్ని మొబైల్ యాప్ ద్వారా సమాచారం సేకరిస్తూ ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. దీని తక్షణమే రద్దు చేయాలని కోరారు. బాయ మూల్యాంకనం ఉపాధ్యాయుల స్వేచ్ఛను అరిస్తుందన్నారు విద్యార్థులలో పరీక్షల భయాన్ని సృష్టిస్తుంది అంతర్గత మూల్యాంకరమే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగకరమన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు బోధ నేతల పనులకు ఎక్కువగా వినియోగించడం వల్ల పాఠశాల పనులకు మిగతం కలుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల వీరారెడ్డి మాట్లాడుతూ 7002 మెమోను వెంటనే రద్దుచేసి అంతర్గత మూల్యాంకర విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవలో పారిశుద్ధ్య కార్మికుడికి సన్మానం

**నల్లగొండ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నకిరేకల్ మండల కేంద్రం: స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, మండలాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి సన్మానిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మచారి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు పల్స సైదులును మండల స్థాయిలో ఉత్తమ సేవలందించినందుకు గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బ్రహ్మచారి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవల వల్లే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. వారి సేవలను ప్రజలు గుర్తించి గౌరవించాలని, ప్రోత్సహించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి నెలా గ్రామపంచాయతీల ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరి నూనె, చేతి తొడుగులు, సబ్బులు తదితర నిత్యా వసరాలను తప్పనిసరిగా అందించాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీఓ రజిత, సర్పం చుల సంఘం మండల అధ్యక్షుడు నర్సింగ్ ఎల్లయ్య, గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# చురుకైన వృద్ధాప్యంపై అవగాహనకు వాకథాన్

## తరాల మధ్య అనుబంధం,వృద్ధుల ఆరోగ్య పరిరక్షణపై సందేశం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆరోగ్యకరమైన, చురుకైన వృద్ధాప్యంపై అవగాహన కల్పించేందుకు బుధవారం వాకథాన్ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ చౌరస్తా, పోస్టాఫీసు మీదుగా ప్రణామ వృద్ధుల సంరక్షణ కేంద్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వయోవృద్ధులు, యువత, వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వృద్ధాప్యంలోనూ శారీరక దారుఢ్యం, చురుకుదనం, ఆరోగ్య పరిరక్షణకు నడక,యోగా వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు అవగాహన కల్పించారు.

**తరాల మధ్య అనుబంధానికి ప్రతిజ్ఞ**

వయోవృద్ధులు,యువత కలిసి వాకథాన్‌లో పాల్గొనడం ద్వారా తరాల




మధ్య అనుబంధం,పరస్పర గౌరవం పెంపొందించే సందేశాన్ని చాటారు. అనంతరం వృద్ధుల పట్ల ప్రేమ,గౌరవభావంతో వ్యవహరిస్తూ వారి సంక్షేమానికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు విద్యాసాగర్, హమీద్‌ఖాన్, పర్యవేక్షకురాలు హుస్సేన్, గుండా రమేష్, చైతన్య, వినోద్‌కుమార్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ డైరెక్టర్ గా సోమిరెడ్డి ఘనవిజయం

**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కోలనుపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంతిరి సోమిరెడ్డి నలగొండ రంగారెడ్డి జిల్లా ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ డైరెక్టర్ గా విజయం సాధించారు. ఆలేరులో బిఆర్ఎస్ పార్టీ గెలిచింది అంటే కాంగ్రెస్ పతనం మొదలు అవుతుందని అర్థం. ఇప్పటికిప్పుడు ఎలక్షన్లు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది అన్నారు. అనంతరం ఎన్నికైన సోమిరెడ్డికి పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిజిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, బోట్ల యాదయ్య ఎగ్గిడి కృష్ణ , ఖలీల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత 36వ రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిలభారత రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ.. బుధవారంరోజు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ.... ఈ మహాసభలకు 29 రాష్ట్రాల నుండి 2000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని నవంబర్ 15న నల్లగొండ పట్టణంలో ఎన్జీ కాలేజీలో లక్ష మంది రైతులతో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలను రద్దు చేయాలని రైతులకు ఓటర్లకు మీటర్లు పెడతామని విద్యుత్ విపత్తు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు పెద్దలు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య,బొల్లెదు సైదులు, కట్ట రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.



# పల్లా జంగారెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ఘన నివాళులు

**దేవరకొండ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి) :**





దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాస్ రెడ్డి (రెడ్డి బుక్ సెంటర్) తండ్రి పల్లా జంగారెడ్డి మృతి చెందడం పట్ల దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జంగారెడ్డి మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం వారి స్వగ్రామమైన పడమటిపల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పల్లా జంగారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి ఎమ్మెల్యే బాలు నాయక్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పల్లా జంగారెడ్డి మృతి వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. ఈ అత్యంత విషాదకర సమయంలో కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మారుపాకుల సురేష్ గౌడ్, దొండేటి మల్లారెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని పల్లా జంగారెడ్డికి నివాళులు అర్పించారు.

## తల్లిపాలు ఆరోగ్యానికి మేలు సిడిపిఓ స్వరాజ్యం రేఖల

**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

తల్లిపాలు పుట్టిన బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు కరమని సిడిపిఓ స్వరాజ్యం రేఖల అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని షరాజీపేట సెక్టర్ నందు పోషనా మాస కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ తల్లి బిడ్డ ఆరోగ్యానికి సమతుల ఆహారం ప్రాధాన్యతను ప్రోత్సహిస్తుంది అని బిడ్డ యొక్క మెదడు రెండు సంవత్సరాల వరకు మాత్రమే అభివృద్ధి చెందుతుందని మొదటి 1000 రోజులలో అనగా గర్భంలో ఉన్న 270 రోజులు బిడ్డ మొదటి సంవత్సరం 365 రోజులు రెండవ సంవత్సరం 365 రోజులు ప్రాముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ రోజులలో ఎదిగిన మెదడు జీవిత కాలానికి కేవలం తల్లి తీసుకునే ఆహారంపై బిడ్డకి కేవలం తల్లిపాలు ఆరు నెలల వరకు పట్టించడం పై ఏడవ నెలలో అనుబంధ ఆహారం అందించడం బిడ్డకి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం అందించడం మాత్రమే మెదడు అభివృద్ధికి దోహదం చేస్తుందని ప్రతి పూటకు అన్నం పాలు గుడ్డు, కూరగాయలు పప్పు ఉండేలా చూసుకోవడం వల్ల అన్ని పోషకాలు శరీరానికి అందుతాయని తెలియజేశారు. పోషణ మాసంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు అన్న ప్రసనాలు అక్షరాభ్యాసంలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్, సెక్టర్ సూపర్వైజర్ ఆండాలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

### - మాటూరులో 70 వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

### - ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)**

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు వారి శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మండల లోని మాటూరు గ్రామంలో కీర్తిశేషులు తుమ్మల ప్రసూనారెడ్డి మెమోరియల్ ఛాంపియన్షిప్ 2026-2027 లో భాగంగా 70వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంటు నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. కబడ్డీ వంటి దేశీయ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ కలిగి ఉన్నాయని ఇలాంటి పోటీల ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని అవసరం ఉందన్నారు. క్రీడలో గెలుపోటములు సహజమని ఓటమి నుంచి పాటలు నేర్చుకొని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. క్రమశిక్షణ పట్టుదల జట్టు స్ఫూర్తి కష్టపడే తత్వం క్రీడల ద్వారా అలవాటు పడతాయని పేర్కొన్నారు జిల్లాస్థాయి పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు క్రీడ వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని



తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి క్రీడలను కెరీర్ గా కూడా ఎంచుకోవాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం సహకారం అందించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు పీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం కబడ్డీ పోటీలో పాల్గొన్న క్రీడాకారులను వారు అభినందించి పోటీలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జన్నె సిద్ధులు, ఉపసర్పంచ్ రాములు, మండల విద్యాధికారి రఘురాం రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, పలు గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుంది భూషపాక రాములు పదవి విరమణ

## - జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి

**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని గ్రామాల్లో బడి గుడి రెండు బాగుంటేనే గ్రామాలు బాగుపడతాయని ప్రభుత్వ బడుల్లో రాణించి ఎందరో ఉన్నత శిఖరాలు అధిరోహించారూ అని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూషపాక రాములు హిందీ పండిట్ పదవి విరమణ కార్యక్రమానికి వారు హాజరై ముందుగా వారి దంపతులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 600 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. బిక్షపతి సుమారు 30 సంవత్సరాల పైగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలు అందించినటువంటి వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఘడసంతల మధుసూదన్ మాట్లాడుతూ రాములు ఎన్నో పాఠశాలలో తమ సేవలను అందించి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని వారి



సేవలను కొనియాడుతూ వారి స్ఫూర్తిని ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ కూడా తీసుకొని ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు అనంతరం రాముడు దంపతులకు గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి శ్రీపల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, బూడిద శ్రీనివాస్




తిరుపతి రెడ్డి శ్రీధర్ కాంతారావు రవికుమార్ వేణుగోపాల్ సతీష్ శ్రీనివాస్ సంజీవరెడ్డి సుదర్శన్ వెంకటయ్య మహిళ నాయకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం పెండింగ్ డీఏలు,బిల్లుల విడుదలకు కృషి సీపీఎస్ రద్దు కోసం నిరంతర పోరాటం

## - ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు.రాబోయే కాలంలో మెరుగైన పీఆర్సీ సాధించడంతోపాటు పెండింగ్ డీఏలు,బిల్లుల విడుదల కోసం పోరాడుతామని తెలిపారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో నిరంతర ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ కార్యాలయంలో బుధవారం వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన జిల్లా,మండల నాయకులు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి సమక్షంలో పీఆర్టీయూ టీఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ ఆవిర్భావం అనంతరం ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు.ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయడంతోపాటు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**భారీగా చేరికలు**




జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అంకతి వెంకన్న, ప్రధాన కార్యదర్శి పులుసు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు వంగపల్లి రమేష్, జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాస్, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, ఏపీటీఎఫ్ నాయకుడు పద్మం మల్లయ్య తదితరులు పీఆర్టీయూలో సభ్యత్వం తీసుకున్నారు. నూతనంగా చేరిన నాయకులను ఎమ్మెల్సీ సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు కందుకూరి శివశంకర్, ఆడిట్ కమిటీ సభ్యుడు రాపర్తి వీరేష్‌గౌడ్, పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తుడిమిడిలో సహజ వ్యవసాయంపై రైతులకు శిక్షణ

**నల్లగొండ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ఆత్మ కార్యక్రమంలో భాగంగా ఆర్‌పీఎల్ శిక్షణలో భాగంగా శాలిగౌరారం మండలం తుడిమిడి గ్రామంలో బుధవారం రైతులకు సహజ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త అనిల్ పాల్గొని సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. సహజ వ్యవసాయంతో నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణ, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను సాధించవచ్చని ప్రధాన శాస్త్రవేత్త తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందులను అధికంగా వినియోగించడం వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. అలాగే వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత దెబ్బతినడంతో పాటు మానవ ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ వనరులను వినియోగించుకునే విధంగా సహజ వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో శాలిగౌరారం వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, తుడిమిడి గ్రామ సర్పంచ్, మాదారం కలాన్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి, తుడిమిడి గ్రామ రైతులు పాల్గొన్నారు.





# పౌర హక్కుల దినోత్సవం, స్మార్ట్ కార్డుల పంపిణీ

## - పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో రేషన్ డీలర్లకు, అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను, సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర హక్కుల పై అవగాహన కల్పించామని తెలిపారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు

## నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - అధికారులకు కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశం





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని సూచించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ హనుమంత్‌రెడ్డితో కలిసి కలెక్టర్ 14వ వార్డు వినాయకనగర్, కృష్ణానగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీల్లో పర్యటించి రోడ్లు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. వినాయకనగర్ ప్రధాన రహదారిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కారణంగా దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన ఆయన, మరమ్మతు పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కృష్ణానగర్ కాలనీలోని పార్కును సందర్శించిన కలెక్టర్ దాని అభివృద్ధిపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. వార్డులోని ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వర్షాకాలంలో దోమల ద్వారా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతోపాటు డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈ రమాదేవి, ఏఈ వెంకటేశ్వర్లు, ఏఈ అనిల్, వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం కొలనుపాక అధ్యక్షుడిగా మాసాపేట రాజు గౌడ్

**ఆలేరు సెప్టెంబర్ 30( ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని మూడోసారి ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాసాపేట రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా కోటగిరి కృష్ణ, మడిపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా ఆరే అశోక్, కోశాధికారిగా దూడల సాగర్, డైరెక్టర్లుగా మిట్టపల్లి సుభాష్, భీమగొని సారయ్య, గడ్డం సందీప్, మడిపల్లి శ్రీధర్, నిడిగొండ కృష్ణ కాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బైరి రమేష్, పాప రాజా, ఆనందం, కుమ్మరిండ్ల సోమేశ్వర్, బొమ్మెన ఉప్పలయ్య, దూడల భాగయ్య, కుమ్మరిండ్ల ఆంజనేయులు, నల్లగొని బలరాం, కుమ్మరిండ్ల బాల్ నరసయ్య, బైరి అమృతం, మిట్టపల్లి పాండు, పార్వతి కృష్ణమూర్తి, బండి రమేష్, అబ్బా గౌని ప్రభాకర్, నల్లగోని శ్రీను, వడ్లకొండ రాజు, రాంపల్లి శేఖర్, కారింగుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## పసల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల లోని మాటూరు గ్రామంలో మండల సర్పంచ్ ల తోటి పసల క్రికెట్ టోర్నమెంట్ అక్టోబర్ 10 నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని సికిందర్ నగర్ సర్పంచ్ పసల ప్రదీప్ బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరు సర్పంచ్ సిద్దులు, ఆకుల శ్రీనివాస్, మండల విద్యాధికారి రఘురాం రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ కొమురయ్య, రఘునాధ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా పేరేపు ఆనంద్

**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

భారతీయ జనత యువ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా పేరేపు ఆనందు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బాధ్యతను కేవలం ఒక పదవిగా కాకుండా ప్రజలకు పార్టీకి సేవ చేసే గొప్ప అవకాశం గా భావిస్తున్నామన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నాయకుల మార్గదర్శకత్వంలో కార్యకర్తల సహకారంతో నిజాయితీగా అంకితభావంతో బాధ్యతగా పనిచేస్తానాని హామీ ఇచ్చారు. నాకు బాధ్యత అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించాలి

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. శ్యామల..

**నల్గొండ సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి):**

గర్భినిలకు,బాలింతలు, పిల్లలు, మహిళలకు పోషకాహారం తో పాటు ఐరన్, కాల్షియం, మెగ్నిషియమ్, పోటాషియం, వంటి పోషకాల అవసరమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. శ్యామల సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్గొండ మండలంలోని చందనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. శ్యామల మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలలో చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ, సమతుల ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో లభించే సేవలు, గర్భిణీ స్త్రీలు , బాలింతలు, 6 నెలల నుండి 3 స రాల పిల్లల పోషణ వంటి సేవలు అందుతున్నాయని పిల్లలు, స్త్రీలకు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉషశ్రీ,అంగన్వాడీ టీచర్స్ పద్మ,, ఏఎన్ఎం లు ధనమ్మ, సిహెచ్ ప్రమీల, ఆశా వర్కర్స్ వి, మంగమ్మ,పి రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు అవగాహన

**నాగారం సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు అవగాహన కార్యక్రమాన్ని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కలెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ హాజరవుతున్నారని కావున మండల ముఖ్య నాయకులు గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ విద్యార్థి, యువజన,బిఆర్ఎస్ అనుబంధ సంఘాలు,పార్టీ అనుబంధ సంఘ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

## - ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్




**గరిడేపల్లి,సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ సూచించారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి పీఎంశ్రీ మోడల్ స్కూల్& జూనియర్ కళాశాల నందు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లు మాదక ద్రవ్యాలు,సోషల్ మీడియా వ్యసనాలకు,ఇతర అనారోగ్యకరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిం చారు.వ్యసనాలకు లోనైతే భవిష్యత్ దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.విద్యార్థులు విద్యపై దృష్టి సారించాలని,ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు.విద్యార్థులు చదువుతోపాటు మంచి,చెడుల గురించి తెలుసుకోవాలన్నారు. తల్లిదండ్రులను,గురువులను గౌరవించాలని కోరారు. అనంతరం పాఠశాలలో మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుం ది.జ్ఞాపకశక్తి తగ్గిపోయి,తీవ్రమైన డిప్రెషన్‌కు లోనవుతారన్నారు. మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించడం పాఠశాల ప్రధాన లక్ష్యాలలో ఒక్కటి అని అన్నారు.విద్యార్థులు సమాజాని కి ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి.నాగరాజు,సతీష్ కుమార్,డా. శివకృష్ణ,విష్ణువర్ధన్,షాహిద్ అక్బర్,అనిల్,నవాబ్,రమేష్, ప్రమీల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం..

## టీయూడబ్ల్యూజే(143) జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్

**నల్గొండ సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి):**



జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీయూడబ్ల్యూజే(143) పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే(143) నల్లగొండ మండల కమిటీని అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గతంలో హెల్త్ కార్డుల సాధనతో పాటు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు



ఆర్థిక సాయం, వారి పిల్లల విద్యకు చేయూత అందించినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ అల్లం నారాయణ ఆధ్వర్యంలో కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టుల హెల్త్ కార్డులు కొన్ని ఆసుపత్రుల్లోనే పరిమితంగా అమలవుతున్నాయని, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో కార్డులు చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా క్యాష్‌లెస్ వైద్య సేవలు అందించాలని కోరుతూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పోస్టుకార్డు కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**నూతన కమిటీకి అభినందనలు..**

టీయూడబ్ల్యూజే(143) నల్లగొండ మండల నూతన అధ్యక్షుడిగా చిక్కుల యాదగిరి (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా పేరం సుభాష్ (వార్తా వేదిక సూర్య) ఎన్నికైన సందర్భంగా వారిని జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోలి విజయ్‌కుమార్, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, నరసింహమూర్తి, జిన్నే శ్రీనివాసరెడ్డి, పోగుల రమేష్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు వెంకన్న, ఎర్రబెల్లి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

**ఆలేరు సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కంతి మధు ఆధ్వర్యంలో బుధవారం సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, వార్డు సభ్యులు బాలరాజు, గ్రామపంచా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎం బి బి ఎస్ సీటు సాధించిన పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30,(ప్రజాజ్యోతి):**

పట్టణంలోని స్థానిక కేవీఎల్ ఎన్ జూనియర్ కాలేజీలో చదువుకొని గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన పేద విద్యార్థి చందమళ్ళ వసంత్ కు బుధవారం దివ్యాంగ క్లబ్ ప్రెసిడెంట్ దిద్దకుంట్ల శంకర్ రెడ్డి, వెంకటరమణ దంపతులు ఆర్థిక సహాయం చేసి చేయూత అందించారు. విద్యార్థి తండ్రి శ్యాంసుందర్ తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నారు. విద్యార్థికి బుక్స్ కొనుగోలుకై ఆర్థిక సాయం కావాలని అడగగా లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ,చైతన్య జనసేవా సంఘం దివ్యాంగ క్లబ్ నుండి ప్రెసిడెంట్ దిద్దకుంట్ల శంకర్ రెడ్డి వెంకటరమణ దంపతులు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కోల సైదులు ముదిరాజ్, సింగు రాంబాబు ఏచూరి భాగ్యలక్ష్మి ఏచూరి మురారి మరియు కేవీఎల్ఎన్ కాలేజీ కరస్పాండెంట్ బిక్కుమల్ల కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్స్ పి ఎల్ ఎన్ రెడ్డి,టి హనుమంత రెడ్డి పాల్గొన్నారు.



# సర్వోత్తమ్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం

**నాగారం సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి.**

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కడారు రజనీకర్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా బుధవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి వరసత్వాన్ని అందిపుచ్చుకొని ప్రజాసేవలో ముందుకు సాగాలని అన్నారు. సర్వోత్తమ రెడ్డి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. సర్వోత్తమ రెడ్డికి టికెట్ కేటాయించిన టిపిసిసికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు.



# గ్రోమోర్ షాపు ముందు రైతుల ధర్నా

## - ఆలేరు గ్రోమోర్ ఎరువుల షాప్ లో తీసుకున్న వరి వంగడాలు

## - కల్తీవి అయినందున వరి క్షీణించడంతో మోసపోయిన రైతు

## - కల్తీ విత్తనాలపై వెంటనే విచారణ జరిపి షాఫ్ ను సీజ్ చేయాలి

## - గ్రోమోర్ యాజమాన్యం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

**ఆలేరు సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి**

జూలై నెలలో యాదగిరిగుట్ట మండలం బాహు పేట గ్రామానికి చెందిన పంజాల గోవర్ధన్ అనే రైతు ఆలేరు లో ఉన్న గ్రోమోర్ ఎరువుల షాప్ లో కావేరి కింటూ అనే వరి విత్తనాలను కొనుగోలు చేయడం జరిగింది.ఈ వరి విత్తనం నారు అనంతరం నాటు వేయడంతో వరి పూర్తిగా క్షీణించి వరి స్థానంలో బలంగా ఒడిపిలి రావడంతో రైతు గోవర్ధన్ అయోమయానికి గురయి ఆర్థికంగా నష్టపోయాడు. నారు వారి చేనుగా రాకుండా పూర్తిగా క్షీనించి ఒడిపిలి వ హిందని ఆలేరు గ్రో మోర్ షాఫ్ లో అడుగడం జరిగింది.గ్రోమోర్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వ్యవసాయ అధికారులను కలిసి వివరించగా వారూ పట్టించుకోలేదు.ఈ పరిస్థితులలో ఏమీ చేయలేని గోవర్ధన్ అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)ను సంప్రదించడం,ఇతర రైతు సంఘాలతో కలిసి ఆలేరు గ్రోమోర్ షాఫ్ ముందు పెద్ద ఎత్తున ధర్నాకు పూనుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి



గడ్డం నాగరాజు,అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్ మాట్లాడుతూ,నకిలీ వరి విత్తనాలను సరఫరా చేస్తున్న ప్రైవేట్ విత్తన కంపెనీ యాజమాన్యాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించకపోవడంతోనే ఇలాంటి కల్తీ వరి,ఇతర పంటలకు వాడే విత్తనాలు రావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.ఆలేరు గ్రోమోర్ యాజమాన్యం సరఫరా(అమ్ముతున్న) చేస్తున్న కల్తీ వరి విత్తనాలను పరిశీలన,విచారణ జరిపి ఆలేరు గ్రోమోర్ షాఫ్ ను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు.కల్తీ ఎరువులను,



విత్తనాలను సరఫరా చేస్తున్న, అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కల్తీ వరి విత్తనాల మూలంగా నష్టపోయిన రైతు పంజాల గోవర్ధన్ కు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు.కూలీ ఏ ఐ కె ఎం ఎస్ నాయకులు పంజాల మురళి, బూషే శ్రీశైలం, పారెల్లి పెద్దులు, పారెల్లి సత్తయ్య, బుడిగే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో చోరీ

## - ఆర్టిసి బస్సులో 15 తులాల బంగారం మాయం

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ వద్ద బంగారం చోరీకి గురి అయింది. హుజూర్ నగర్ ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తులుపునూరి పద్మావతి సూర్యప్రకాష్ లు కోదాడ నుండి హుజూర్ నగర్ రావడానికి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ వద్ద మిర్యాలగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కి హుజూర్ నగర్ వస్తున్నారు. కాగా ఆమె బ్యాగ్ లో ఉన్న సుమారు 15 తులాల బంగారం (రూ. 22 లక్షల 50) వేల విలువ గల బంగారం నడుస్తున్న బస్సులో గుర్తు తెలియని వ్యక్తులు ఆర్టీసీ బస్సులో చోరీ గురైనట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితురాలు ఫిర్యాదు ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# పాస్టర్, అతని కుటుంబం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

## - పెదామాము డేవిడ్ రాజు

**నల్గొండ సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి):**

సొంత గృహంలో ప్రార్థనలు చేసుకుంటున్నా పాస్టర్ కుటుంబం పై మహిళల, యువకులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ దళిత క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదామాము డేవిడ్ రాజు, సాగర్ నియోజక వర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు దుబ్బ డేవిడ్ రాజ్ అధికారులను కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించి అనంతరం. కలెక్టరేట్ ఆవరణలో యు డి సి ఎఫ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చింతపల్లి మండలం కుర్మెడు గ్రామం లో ఒక పాస్టర్ పై కొంతమంది యువకులు వారి వసతి గృహం లో ప్రార్థన చేస్తుండగా పాస్టర్ కుటుంబం అక్కడ ఉన్న మహిళలపై , యువకుల పై దాడి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు జనావాసాల దగ్గర ప్రార్థన చేసుకోవడం నేరం గా చూడటం సరే ఇది కాదన్నారు. ఇది అన్యమత ప్రచారం గా భావించి గృహాల్లో అనేకులు వచ్చి రాళ్ళు విసిరి, గృహం లోని కిటికీలు , సామాను లు ధ్వంసం చేసి, అక్కడ బయాంత్రతుల కు సృష్టించడం చట్టరీత్యా నేరమన్నారు . ఈ దాడులు క్రైస్తవులందరి మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని క్రైస్తవుల పై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో క్రైస్తవులపై ఇలాంటి దాడులు జరిగితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాలియా మండల అధ్యక్షులు ఏపీ ప్రభాకర్, నిడమనూరు మండలం అధ్యక్షులు యోహాను, వైస్ ప్రెసిడెంట్ బొజ్జ విజయ రాజు, పాస్టర్ జీవన్, రవి కుమార్, ఎలీషా రావు, రాజ్ పాల్ క్రిస్టియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోషణ మాసంలో గర్భిణీలకు శ్రీమంతాలు నకి

## ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలే ఉత్తమం





**నల్లగొండ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్ మండలం నోముల గ్రామంలో పోషణ మాసంలో భాగంగా ఓగోడు సెక్టార్ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ప్రసవం అనంతరం గంటలోపే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ భవాని సూచించారు. ఆరు నెలల తర్వాత రెండేళ్ల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని తెలిపారు.కార్యక్రమంలో నోముల హెచ్ఎం పాప ప్రసాద్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, సరిత, ఖైరునిస, అస్మత్, ఇంతియాజ్, ఓగోడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చింతలపాలెం పంచాయతీలో ఆర్టీఐ జోరు

## - వరుసగా ఆర్టీఐ దరఖాస్తులు

## - నిధులు.. ఖర్చులు.. పనులు.. పన్నుల వసూళ్లపై ఆరా

**చింతలపాలెం, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం గ్రామపంచాయతీలో ప్రస్తుతం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) దరఖాస్తుల జోరు కొనసాగుతోంది. గ్రామపంచాయతీ పాలన, నిధుల వినియోగం, అభివృద్ధి పనులు, ఖర్చులు తదితర అంశాలపై వివరాలు కోరుతూ రెండు రోజుల వ్యవధిలో వరుసగా ఆర్టీఐ దరఖాస్తులు దాఖలు కావడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా బుధవారం ముగ్గురు వార్డు సభ్యులు, గ్రామస్తులు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీకి సంబంధించిన నిధులు, ఖర్చులు, వీధిలైట్లు, ఇంటి పన్నుల వసూళ్లు, ఇళ్ల నిర్మాణ అనుమతులు, ఆడిట్ తదితర అంశాలపై పూర్తి వివరాలు కోరారు. ఈ మేరకు ఎంపీవో భూపాల్‌రెడ్డికి దరఖాస్తు అందజేశారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు, వాటి వినియోగం, వివిధ పనులకు చేసిన ఖర్చులపై పూర్తి వివరాలు కోరారు. జనరల్ ఫండ్, మినరల్ ఫండ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు ఇతర నిధుల వివరాలు, వాటికి సంబంధించిన బిల్లులు, వౌచర్లు, క్యాష్‌బుక్, లెడ్జర్లు, బ్యాంకు ఖాతాల రికార్డుల ప్రతులను అందించాలని కోరారు. అలాగే గ్రామపంచాయతీలో వీధిలైట్ల కొనుగోళ్లు, మరమ్మతులు, నిర్వహణ, విద్యుత్ బిల్లులు, ఇంటి పన్నుల డిమాండ్, వసూళ్లు, బకాయిలు, బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన మొత్తాలు, ఇళ్ల నిర్మాణ అనుమతులు, వాటి ద్వారా వచ్చిన ఫీజులు, ఆడిట్ నివేదికలు, ఆడిట్ అభ్యంతరాలు



తదితర వివరాలను కూడా కోరారు. ఇలా వరుసగా ఆర్టీఐ దరఖాస్తులు దాఖలు కావడంతో గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు, వాటి వినియోగం, పంచాయతీ ఆదాయ వనరులు, అభివృద్ధి పనుల నిర్వహణ తదితర అంశాలపై మరింత సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్న చర్చ స్థానికంగా జరుగుతోంది. ఇదిలా ఉండగా.. రెండు రోజుల క్రితం కూడా ఆరుగురు వార్డు సభ్యులు ఆర్టీఐ దరఖాస్తు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో యరబోలు రామిరెడ్డి, జంగాల పుల్లయ్య, రియాజ్, ముత్యం, మస్తాన్, మౌలా అసరార్, షబిల్, రఫీ, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, పల్లె నరేందర్‌రెడ్డి, ఇస్మాయిల్, అసిఫ్, నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా "అంగన్ కా మిలన్" కార్యక్రమాన్ని పోచంపల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో జలాలపుర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, ఆయమ్మలను ఘనంగా సన్మానించారు. చిన్నారుల సంరక్షణ, తల్లులుపిల్లల ఆరోగ్యం, పోషకాహారంలో వారి సేవలు అభినందనీయమని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షు రాలు మాధురి చంద్ర అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డితో పాటు మహిళా మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా సీఎంఆర్ఎఫ్

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బచ్చలకూరి కృష్ణప్రసాద్

**గరిడేపల్లి,సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

ఆపదలో ఉన్న పేదలకు నేను న్నానంటూ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అందిస్తూ వారికి కొండంత అండ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బచ్చలకూరి కృష్ణప్రసాద్ తెలిపారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో గరిడేపల్లి మండలం కల్మల్ చెరువుకు చెందిన అమరవరపు మేరమ్మ భర్త లింగయ్యకు రూ.32,500ల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,అర్హులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా మంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు.ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో మరింత మంది అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు పున్నా నాగరాజు, గ్రామ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అమరవరపు గిరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరవర పు శ్రీను,లబ్ధిదారులు తదితరు లు పాల్గొన్నారు.



# భీమనపల్లిలో ఘనంగా పోషణ మాసం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

మండలంలోని భీమనపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్నాటి వరలక్ష్మి పాండు, వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# మా జీవనాధారం లాక్కుంటారా?

## - నోటీసుల్లేవు.. సమాచారం లేదు..

## సబ్‌స్టేషన్ భూమిపై రైతు కన్నీటి గోడు

## - ఇప్పటికే భూమి కోల్పోయాం.. మిగిలినదీ తీసుకుంటారా?



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ఉమ్మడి చెన్నారం గ్రామపంచాయతీలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన భూమి విషయంలో రైతు అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 24లోని ఎకరం భూమిలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. అక్టోబర్ 2న శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో బుధవారం కొండమల్లేపల్లి విద్యుత్ ఏఈ దేవుజీ నాయక్ ఇతర అధికారులతో కలిసి స్థల పరిశీలనకు వెళ్లారు.అయితే అక్కడికి చేరుకున్న రైతు అధికారులను అడ్డుకుని తన ఆవేదనను వ్యక్తం చేశారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మా భూమి వద్దకు వచ్చి స్థల పరిశీలన చేయడం ఎలా అంటూ ప్రశ్నించారు.రైతు మాట్లాడుతూ గతంలో తమ కుటుంబానికి ఉన్న భూమిలో సుమారు నాలుగు ఎకరాలను ప్రభుత్వం తీసుకుని అక్కడ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల నిర్మించిందని తెలిపారు. ఆ సమయంలోనూ తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నిర్మాణం చేపట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మాకు ఉన్న భూమిని ప్రభుత్వం తీసుకుంది. ఇప్పుడు మిగిలిన భూమి విషయంలో కూడా మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నోటీసులు ఇవ్వకుండా అధికారులు వస్తున్నారు. మా కుటుంబానికి మిగిలింది ఇదే భూమి. ఈ భూమిని నమ్ముకునే మేము బతుకుతున్నాం. ఇది కూడా పోతే మా కుటుంబానికి జీవనాధారం ఉండదు అంటూ రైతు కన్నీరుమున్నీరయ్యారు.ప్రస్తుతం సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన సర్వే నంబర్ 24లోని భూమి ప్రభుత్వ భూమి అని అధికారులు చెబుతున్నప్పటికీ, ఆ భూమిపై తమకు ఉన్న హక్కులు, భూమి వివరాలు, కేటాయింపు ప్రక్రియ గురించి తమకు ముందుగా ఎందుకు తెలియజేయలేదని రైతు ప్రశ్నించారు. ప్రభుత్వ భూమి అయినా సరే.. తమ కుటుంబ జీవనాధారానికి సంబంధించిన భూమి విషయంలో కనీసం సమాచారం ఇచ్చి, తమ అభ్యంతరాలను తెలుసుకోవాల్సిన అవసరం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ముందుగానే మాకు నోటీసులు ఇచ్చి ఉంటే మా సమస్యను చెప్పుకునే అవకాశం ఉండేది. మాకు తెలియకుండానే నిర్ణయాలు తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభిస్తే మేము ఎక్కడికి వెళ్లాలి అని రైతు ప్రశ్నించారు.భూమి విషయంలో పూర్తి వివరాలను తెలియజేసి, రెవెన్యూ రికార్డులను పరిశీలించి, గతంలో తమ కుటుంబ భూమి తీసుకున్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని తమకు న్యాయం చేయాలని రైతు కోరారు. రైతు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో విద్యుత్ అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

### ప్రభుత్వ భూమే: తహశీల్దార్

ఈ విషయంపై తహశీల్దార్ మన్నె నరేందర్‌ను వివరణ కోరగా.. చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి పై అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తెలిపారు. సర్వే నంబర్ 24లో సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన భూమి పూర్తిగా ప్రభుత్వ భూమేనని స్పష్టం చేశారు.



### రైతు ఆవేదనపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి

భూమి ప్రభుత్వదేనని రెవెన్యూ అధికారులు స్పష్టం చేస్తున్న నేపథ్యంలో, రైతు చెబుతున్న గత భూమి స్వాధీనం, నోటీసులు ఇవ్వలేదన్న ఆరోపణలపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. గతంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల నిర్మాణం కోసం తీసుకున్న భూమికి సంబంధించిన రికార్డులు, ప్రస్తుత సర్వే నంబర్ 24 భూమి వివరాలను పరిశీలించి వాస్తవ పరిస్థితిని రైతుకు వివరించాలని కోరుతున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై స్పందించి తమ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. తమ జీవనాధారమైన భూమి విషయంలో తమ ఆవేదనను అర్థం చేసుకుని, సంబంధిత రికార్డులను పరిశీలించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.అభివృద్ధి కార్యక్రమమైన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, అదే సమయంలో రైతు కుటుంబ జీవనాధారానికి సంబంధించిన ఆవేదనను కూడా పరిగణనలోకి తీసుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని రైతులకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

## - గాంధీ జయంతి రోజున పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

## :టీయూడబ్ల్యూజే143 దేవరకొండ

## డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్



**దేవరకొండ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని టీయూడబ్ల్యూజే143 దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశలవారీ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.అందులో భాగంగా అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని దేవరకొండతో పాటు అన్ని మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహాల ఎదుట పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జర్నలిస్టులు పోస్ట్‌కార్డుల ద్వారా ప్రభుత్వానికి తమ విజ్ఞప్తిని తెలియజేయాలని కోరారు.ఈహెచ్ఎస్‌కు బదులుగా ఈజేహెచ్ఎస్ పథకాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. పోస్ట్‌కార్డుపై జర్నలిస్టు పేరు, పనిచేసే సంస్థ, జిల్లా వివరాలను నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం, 6వ అంతస్తు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం, హైదరాబాద్500022 చిరునామాకు పంపాలని సూచించారు.అక్టోబర్ 2న దేవరకొండ పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట నిర్వహించే పోస్ట్‌కార్డు ఉద్యమానికి నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరూ హాజరై విజయవంతం చేయాలని కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ పిలుపునిచ్చారు.

# అప్పుల బాధ.. అమ్మమ్మను బలిగొన్న మనుమడి దురాశ!

## - కేవలం మూడు రోజుల్లోనే హత్య కేసును ఛేదించిన చౌటుప్పల్ పోలీసులు

## - భారీగా బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం





**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట్ గ్రామంలో సంచలనం సృష్టించిన వృద్ధురాలి అనుమానాస్పద మృతి కేసులో దారుణ నిజాలు వెలుగులోకి వచ్చాయి. అప్పుల బాధ, ఈఎంఐల చెల్లింపుల భారం తాళలేక కన్నూమిన్నూ కానని మనుమడే.. తనకు వరుసకు అమ్మమ్మ అయిన వృద్ధురాలిని అతి దారుణంగా హతమార్చినట్లు పోలీసులు తేల్చేశారు. బుధవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ పి. మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ కుమార్‌తో కలిసి కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. తూప్రాన్‌పేట్ గ్రామానికి చెందిన మంటిపల్లి యాదమ్మ (70) అనే వృద్ధురాలు గత నెల 27వ తేదీన తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మేనల్లుడు మంటిపల్లి దర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీసులు మొదట సెక్షన్ 194 దీఛీూా కింద అనుమానాస్పద మృతిగా కేసు (జతీ.చీశీ. 538/2026) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పోస్టుమార్టంలో మృతదేహంపై ఉన్న గాయాలను పరిశీలించిన వైద్యులు ఇది ముమ్మాటికీ హత్యేనని తేల్చిచెప్పారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా రికార్డులు (జఱ=) ఆధారంగా దర్యాప్తును వేగవంతం చేశారు.

**ఈ విచారణలో మృతురాలి బంధువైన మంటిపల్లి రాజుపై పోలీసులకు అనుమానం బలపడింది.**

మంగళవారం ఉదయం తూప్రాన్‌పేట్‌లోని తన నివాసంలో ఉన్న మంటిపల్లి రాజును పోలీసులు అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు నిజాలు కక్కేశాడు. పాల వ్యాపారం చేసే రాజు.. విపరీతమైన అప్పులపాలయ్యాడు. సమయానికి నెలవారీ ఈఎంఐలు కూడా చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. ఎలాగైనా డబ్బు సంపాదించాలన్న దురాశతో.. ఒంటరిగా ఉంటున్న తన అమ్మమ్మ యాదమ్మపై కన్నేశాడు. నగదు, ఆభరణాల కోసం ఆమెను హత్య చేసి, ఇంట్లోని బంగారం, వెండి వస్తువులను దోచుకెళ్లినట్లు విచారణలో అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి సుమారు 5.4 తులాల బంగారు ఆభరణాలు, సుమారు 159 తులాల వెండి ఆభరణాలు, ఒక వివో వై20జి (ఎ×మ్‌ 20+) స్మార్ట్ ఫోన్, హత్యకు, రవాణాకు ఉపయోగించిన పాషన్ ప్లస్ మోటార్ సైకిల్ (ు+ 30 దీ 4845)ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సవాల్‌గా తీసుకుని త్వరితగతిన ఛేదించిన చౌటుప్పల్ డి.ఎస్.పి. పి. మధుసూదన్, ఇన్స్‌పెక్టర్ జి. మన్మధ కుమార్, ఎస్సైలు పి. రవీందర్ (చౌటుప్పల్), సతీష్ (రామన్నపేట)లతో పాటు సిబ్బంది నర్సిరెడ్డి (హెచ్‌సీ), సందీప్, భరద్వాజ్, ప్రవీణ్ (పీసీలు)లను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# అర్హులైన ఓట్లను తొలగించొద్దు..

## - సీఈసీ జ్ఞానేశ్ కుమార్- తొలగించాలి.. ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలి..

## - ఓటు హక్కు పరిరక్షణ పై వామపక్షాల పోరాటం..

## - ఓటర్ల జాబితా సవరణ నిలిపివేసి.. అర్హులైన ఓట్లను పునరుద్ధరించాలి..

## - అక్టోబర్ 1న వామపక్షాల ఆధ్వర్యంలో నల్గొండలో నిరసన..

## - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, (సీపీఐ ) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.



**నల్లగొండ సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి):**

ఓటు హక్కు పరిరక్షణలో ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేసి, తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించాలని కోరారు. బుధవారం నల్లగొండలోని మగ్దుమ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, ఎలాంటి కారణంతోనూ అర్హులైన పౌరుల ఓట్లను తొలగించరాదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం తీరుపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణలో భాగంగా వివిధ కారణాలతో భారీ సంఖ్యలో ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సుమారు రెండు లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణ చేపడుతున్నారని, ఇప్పటివరకు తమకు అందిన సమాచారం ప్రకారం సుమారు 45 వేల మందికి నోటీసులు అందినట్లు తెలిపారు. మిగిలిన వారికి నోటీసులు అందకపోవడం, విచారణ సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలని కోరుతూ అక్టోబర్ 1న నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో వామపక్షాలు, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు హాషం, పుచ్చాకాయల నర్సిరెడ్డి, నల్పరాజు సైదులు, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



గుండెబోయిన నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, టి.వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి కె.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కళకు పర్యాటక సొబగులు... పోచంపల్లికి ప్రపంచ ఖ్యాతి

# 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి'తో యువతకు ఉపాధి.. చేనేతకు మార్కెట్

## - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి







**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

పోచంపల్లి చేనేత కళ, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి అందాలను దేశ, విదేశీ పర్యాటకులకు పరిచయం చేసి పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పోచంపల్లి ఇక్కత్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకువచ్చేలా వినూత్న కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని టూరిజం పార్క్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అనంతరం 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి' కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన టూరిజం గైడ్స్, చేనేత కార్మికులతో సమావేశమై పర్యాటకులకు అందించాల్సిన అనుభవాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోచంపల్లి పర్యాటక అభివృద్ధికి 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి' కార్యక్రమాన్ని సమగ్రంగా రూపొందించాలని అన్నారు. పర్యాటకులు పోచంపల్లికి వచ్చినప్పుడు కేవలం ఇక్కత్ వస్త్రాలను కొనుగోలు చేయడమే కాకుండా, వాటి తయారీ వెనుక ఉన్న చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఇక్కత్ వస్త్రాల తయారీ ప్రక్రియ, రంగులు అద్దే విధానం, చేనేత మగ్గాలపై వస్త్రాల తయారీ వంటి అంశాలను పర్యాటకులకు ప్రత్యక్షంగా చూపించేలా ప్రత్యేక అనుభవ కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు. అలాగే పోచంపల్లి ప్రాంతంలోని స్థానిక ఆహారపు ప్రత్యేకతలు, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవన విధానాన్ని పర్యాటకులకు పరిచయం చేయాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లోని ప్రకృతి అందాలను కూడా పర్యాటక ప్యాకేజీల్లో భాగం చేయాలని అన్నారు. 'ఎక్స్‌పీరియన్స్ పోచంపల్లి' కార్యక్రమం ద్వారా స్థానిక యువతకు పర్యాటక గైడ్స్‌గా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, చేనేత కార్మికులకు కూడా ప్రత్యక్షంగా ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకుల ద్వారా ఇక్కత్ వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు లభిస్తాయని, తద్వారా పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో మరింత గుర్తింపు లభించే అవకాశం ఉందన్నారు.

### చేనేత కార్మికులకు కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికుల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాల్లో కంటి సమస్యలను గుర్తించిన వారికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లను పంపిణీ చేశారు. చేనేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత లవకుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, చేనేత, జౌళి శాఖ సిబ్బంది, టూరిజం గైడ్స్, అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం









**నిడమనూరు, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలో వివిధ పాఠశాలలలో విధులు నిర్వహిస్తున్న 21 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైయ్యారు. బుధవారం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 21మందిని ఎంపిడిఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యా యులను నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్అంకతి సత్యం , నిడమనూరు మండల తహాశీల్దార్ జె కృష్ణయ్య , పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ లు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ రెడ్డి ,యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొమరాజు సైదులు , కాంప్లెక్స్ ఉపాధ్యాయులు గౌతమ్ , పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్ , ఎస్టియు శాఖ అధ్యక్షులు ఎల్ అంజయ్య , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు , పాల్గొన్నారు.

# ఇంటింటికి పూల పండ్ల మొక్కల పంపిణీ 10వ వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్

**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో వన మహోత్సవం సందర్భంగా ఇంటింటికి పూల పండ్ల మొక్కలను కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్ బుధవారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి మొక్కలు నాటాలి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత ఆహ్లాదకరమైన వాతావరణం ప్రతి ఒక్కరి సొంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జాఫర్, సిబ్బంది రామయ్య మహేందర్ సిద్దులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మండల అధికారులు లేకుండానే 'సివిల్స్ రైట్స్ డే'.. దళిత కాలనీలో మొక్కుబడి కార్యక్రమం!

## - కిందిస్థాయి అధికారులతోనే నిర్వహణ.. అధికారుల తీరుపై స్థానికుల అసంతృప్తి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

గ్రామంలోని దళిత కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినం' కార్యక్రమం అధికారుల తీరుపై విమర్శలకు దారితీసింది. బుధవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో స్థాయి ఉన్నతాధికారులు హాజరుకాకుండానే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జీపీ ఓ తదితర కిందిస్థాయి సిబ్బందితో కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.దళిత కాలనీల్లో ఎస్సీ ఎస్టీ కేసుల తో పాటు కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా గ్రామస్థులలో అవగాహన కల్పించడం.లి ఎస్సీ, ఎస్టీల సమస్యలు, పెండింగ్ కేసుల పరిష్కారంపై చర్చించడం ముఖ్య ఉద్దేశం.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడడం,ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి సమస్యలకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖ, ఐసిడిఎస్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొని పౌరహక్కులపై పరిష్కార మార్గాలు చూపించాల్సిన కార్యక్రమాన్ని కేవలం మొక్కుబడిగా నిర్వహించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్సీ ఎస్టీ లపై జరుగుతున్న దాడుల కేసులు భూ సంబంధ కేసులు తదితర వాటిపై అవగాహన కల్పించాల్సిన మండల అధికారులు రాకుండా మొక్కుబడిగా కిందిస్థాయి అధికారులను పంపించడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కాలనీలో నెలకొన్న మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలపై సమగ్రంగా దృష్టి సారించాల్సి ఉన్నప్పటికీ.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కార్యక్రమం తూతూమంత్రంగా సాగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాల్సి ఉండగా, కేవలం హాజరు నమోదు చేసి కార్యక్రమాన్ని ముగించడం వల్ల ప్రజలకు ఏమేరకు ప్రయోజనం చేకూరిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.దళిత కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కార్యక్రమం నిర్వహణపై పరిశీలన చేసి, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### - 30 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**చండూరు, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):-**

పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, తహశీల్దార్ రమాకాంత్ శర్మ తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను 30 మంది లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఘనంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆర్థిక ఇబ్బందులతో ఏ పేద కుటుంబం కూడా తన ఇంట్లోని ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తోందన్నారు. ఈ నిధులు నిరుపేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, మణికాంత్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, సర్పంచులు, జీపీవోలు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

### - ఎఫ్‌సీఐ నల్గొండ డీఎం సువీన్ కుమార్.
### - భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చు..
### - ప్రకృతి పరిరక్షణకు పచ్చని బాట..
### - ఎఫ్‌సీఐలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం..

**నల్గొండ, సెప్టెంబర్ 30:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎఫ్‌సీఐ నల్గొండ డీఎం సువీన్ కుమార్ అన్నారు. పరిశుభ్రతా స్వచ్ఛతా హి సేవా (ఎస్ హెచ్ ఎస్ )కార్యక్రమంలో భాగంగా బుధవారం భారత ఆహార సంస్థ నల్గొండ విభాగీయ కార్యాలయం ఆధ్వర్యంలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఎఫ్‌సీఐ సహాయ ప్రధాన అధికారి (నాణ్యత నియంత్రణ) డా. రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలకమని అన్నారు. పరిశుభ్రతతో పాటు పచ్చదనం, పర్యావరణ బాధ్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు విద్యాసాగర్, కె. కృష్ణమూర్తి, ప్రకాశ, రత్న స్వప్న, రవి కుమార్, ఏడుకొండలు, రాము, సాంకేతిక ఉద్యోగుల సంఘం ప్రాంతీయ కార్యదర్శి ఫరీద్, బాబీ నాయక్, సతీష్ రెడ్డి, రమేష్, క్రాంతి, హిమబిందు, రమ్య, నీరజ, కీర్తన తదితరులు పాల్గొన్నారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ కార్యాలయ పరిసరాలను పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**



ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కెవికె శాస్త్రవేత్తలు సూచించారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కెవికె లో జిల్లా వ్యవసాయ శాఖ,(ఆత్మ) హుజూర్ నగర్ డివిజన్ ఆధ్వర్యంలో ఆర్పిఎల్ కార్యక్రమంలో భాగంగా పాలకీ డు మండల రైతులకు వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు పై శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త సి.హెచ్.నరేష్ మాట్లాడుతూ జిల్లాలో వరి సాగు అధికంగా ఉన్నందున పప్పు దినుసులు, నూనెగింజలు,కూరగాయలు, పండ్ల తోటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. పంటల వైవిధ్యంతో రైతులకు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు ఆయా పంటల్లో విత్తన ఎంపిక, ఎరువుల యాజమాన్యం నీటి వినియోగం,చీడపీడల నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు.శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మాట్లాడుతూ సమగ్ర సస్యరక్షణ పంటల యాజమాన్య పద్ధతుల ను రైతులు పాటించాలని సూచించారు.పంటల సాగుతో పాటు పశుపోషణను సమన్వ యం చేసుకోవడం,స్థానిక సహజ వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు.శిక్షణలో ప్రత్యామ్నా య పంటల సాగు,చీడపీడల యాజమాన్యం,సమగ్ర సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.అలాగే ప్రభుత్వ సబ్సిడీలు,రైతులకు అందుబాటులో ఉన్న పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ హుజూర్‌నగర్ ఆర్.రవి, డాక్టర్ పి.అక్షిత్ సాయి,ఏఈవో లు ఎం.గోపి,రియాజ్ తదితరుల తో పాటు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల దినోత్సవానికి ఏర్పాట్లు..

- జిల్లా సంక్షేమ అధికారి లావణ్యకుమారి.

- ఉదయాదిత్య భవన్‌లో అక్టోబర్ 1న జిల్లా స్థాయి కార్యక్రమం..

- ముఖ్య అతిథిగా హాజర్ కానున్న.. జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్.

**నల్గొండ, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి):**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1న ఉదయం 10.30 గంటలకు ఉదయాదిత్య భవన్‌లో జిల్లా స్థాయి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లావణ్యకుమారి తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఈ ఏడాది "దీర్ఘాయువు యుగం – సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థల పునరాలోచన" అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని వయోవృద్ధుల ఆయుష్షును పెంచడంతో పాటు వారి సంక్షేమానికి అవసరమైన చర్యలపై అవగాహన కల్పించనున్నారు. సీనియర్ సిటిజన్ సంఘం, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వయోవృద్ధులు హాజరై తమ సమస్యలను తెలియజేయనున్నారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వారిని సన్మానించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పేర్కొన్నారు.

## పుష్పమ్మ మృతి..
## బీఆర్ఎస్ నేతలు నివాళులు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

మండలంలోని దంతూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మురళి తల్లి పుష్పమ్మ (55) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, నోముల మాధవరెడ్డి, సిద్ధగోని లింగస్వామి, శేఖర్, వార్డు సభ్యులు సందర్శించి నివాళులర్పించారు. అలాగే సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**వలిగొండ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి న్యూస్):**

ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కేర్చిపెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం కేర్చిపెల్లి గ్రామానికి చెందిన మద్దెల వెంకటేష్ బైక్‌పై బయటకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా, కేర్చిపెల్లి నుంచి వలిగొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్‌కు తీవ్ర గాయాలు కాగా, అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్థానికులు సమాచారం అందించడంతో 108 సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
## చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి:

సీఐ రామకృష్ణారెడ్డి

**నడిగూడెం, సెప్టెంబర్30, ప్రజా జ్యోతి**



విద్యార్థులు చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం నడిగూడెం కేవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ, జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు కృషి చేయాలని సీఐ కోరారు. డ్రగ్స్ రహిత, నేర రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నడిగూడెం ఎస్సై తేజస్విని, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు సీహెచ్ కృష్ణ, బి.మహేష్, ఉపేందర్, జాతీయ సేవా పథకం యూనిట్ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తొలిసారి కళాశాలకు విచ్చేసిన సీఐ రామకృష్ణారెడ్డిని ఈ సందర్భంగా అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

## ఎల్ వి ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా నరసింహ నాయక్

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

లంబాడి విద్యార్థి సేన పెన్‌పహాడ్ మండల నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిజన తండాకు చెందిన చైతన్యవంతమైన యువ నాయకుడు బానోతు నరసింహ నాయక్ నియమితులయ్యారు. బుధవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ వీరన్న నాయక్ నేతృత్వంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించి, నరసింహ నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నరసింహ నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన లంబాడి విద్యార్థి సేన నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న హాస్టల్ వసతులు, స్కాలర్‌షిప్‌లు, విద్యా రంగంలోని ప్రధాన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం లంబాడి విద్యార్థి సేన ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తానని ఉద్ఘాటించారు. లంబాడి జాతి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, గిరిజన బిడ్డలకు ఎక్కడ అన్యాయం జరిగినా తానున్నానంటూ ముందుండి బాధితుల తరఫున గళం విప్పుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు నూనావత్ విజయ్ నాయక్ లతో పాటు సైదా నాయక్, రాజు నాయక్ మండల వ్యాప్తంగా ఉన్న లంబాడి విద్యార్థి సేన ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం
## - మండల విద్యాధికారి ప్రభాకర్

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండల కార్యాలయంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ, జ్యోతిబా ఫూలే, బీసీ వెల్ఫేర్ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు మహిపాల్ రెడ్డి, అంజయ్య, నాగేందర్ రెడ్డి, అనురాగ్, కృష్ణయ్య, కులిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి:
# అధికారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశం

**దేవరకొండ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశించారు. బుధవారం దేవరకొండలో ఆర్అండ్‌బీ , పంచాయతీరాజ్, మరియు విద్యుత్ శాఖల అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో గతంలో చేపట్టిన, ప్రస్తుతం కొనసాగుతున్న మరియు పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై శాఖల వారీగా ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు.

**సమీక్షలోని ముఖ్యమైన అంశాలు & ఆదేశాలు:**

ఆర్అండ్‌బీ శాఖ: నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలి. వంతెనలు, కల్వర్టుల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలి. పంచాయతీరాజ్



శాఖ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామాలు, గిరిజన తండాల వరకు సిమెంట్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా ముగించి, కొత్త పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. విద్యుత్ శాఖ: లో-వోల్టేజీ సమస్యలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, మరియు వీధి దీపాల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడే ప్రాంతాలను



గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల అవసరాలకు అను గుణంగా అన్ని శాఖల అధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. పనులు వేగంగా జరగడమే కాకుండా, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన అధికారులను హెచ్చరించారు.

## విద్యా సేవకు ఉత్తమ పురస్కారం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం లో అంకితభావంతో సేవలం దిస్తూ, బోధనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన కీతవారిగూడెం ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు బి.ఇందిరకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించింది. ఈ అవార్డును ఎంఈఓ ఛత్రు నాయక్ అందజేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభం గా అర్థమయ్యేలా బోధించడంతో పాటు క్రమశిక్షణ,సృజనాత్మకత,సామాజిక బాధ్యత వంటి విలువల ను పెంపొందించేందుకు బి.ఇందిర చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది. వినూత్న బోధనా పద్ధతులను అవలంబి స్తూ,ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపు తూ వారి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆమె నిరంతరం కృషి చేస్తున్నారని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతగా భావిస్తూ సేవలందిస్తున్న బి.ఇందిరకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు దక్కడం పాఠశాలకు,కీతవారిగూడెం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామస్థులు ఆమెను అభినందించారు.



# క్రీడాకారులకు అన్ని వసతులతో
# ఔట్‌డోర్ స్టేడియం

### తాటికోల్ రోడ్డులో స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్
### రాత్రివేళల్లోనూ క్రీడలు ఆడేలా లైటింగ్ ఏర్పాటు చేయాలి







**దేవరకొండ, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలోని తాటికోల్ రోడ్డు పెంచికల్ పహాడ్ ప్రాంతంలో క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు ఆడేందుకు ఔట్‌డోర్ స్టేడియం ఏర్పాటు కోసం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.. క్రీడాకారులకు, ప్రేక్ష కులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

**రాత్రివేళల్లోనూ క్రీడలకు అవకాశం**

స్టేడియం చుట్టూ హైమాస్ట్ లైట్లు, ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేసి రాత్రివేళల్లోనూ క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు నిర్వహించుకునేలా ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులు, యువతకు ఉదయం మాత్రమే కాకుండా సాయంత్రం, రాత్రి వేళల్లోనూ క్రీడా సాధనకు అవకాశం ఉండేలా సౌకర్యాలు కల్పించాలన్నారు.

**ప్రేక్షకులకు గ్యాలరీ.. క్రీడాకారులకు సౌకర్యాలు**

స్టేడియం చుట్టూ ప్రేక్షకులు కూర్చొని ఆటలను వీక్షించేలా సీటింగ్ గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారుల కోసం డ్రెస్సింగ్ రూములు, విశ్రాంతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స కేంద్రం, పరికరాల భద్రపరిచే గదులు వంటి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులతో చర్చించారు. క్రికెట్ మైదానంతో పాటు వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడలకు అనువైన సౌకర్యాలు కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో పెద్దస్థాయి పోటీలు నిర్వహించుకునే విధంగా స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

**యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం**

దేవరకొండ ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. వారికి సరైన మైదానం, శిక్షణ, మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానిక క్రీడా ప్రతిభను వెలికితీయవచ్చన్నారు. ప్రతిపాదిత ఔట్‌డోర్ స్టేడియాన్ని క్రీడాకారులకు ఉపయోగపడేలా, ప్రేక్షకులకు సౌకర్యవంతంగా, అన్ని మౌలిక వసతులతో కూడిన ఆధునిక క్రీడా వేదికగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మారుపాకుల సురేష్ గౌడ్, ఎన్ వి టి, హనుమంతు సాయిచంద్ర గౌడ్, జర్పుల బద్యా నాయక్, వాంకునావత్ పాపా నాయక్, సన్నాయిల ఉమామహేశ్వర్, రామావత్ బాబురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు విడుదల చేయాలి: టీయూడబ్ల్యూజే 143 దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు - కొమ్మినేని ఆంజనేయులు యాదవ్

**దేవరకొండ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి) :**

జర్నలిస్టుల ఆరోగ్య భద్రత విషయంలో ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరిని వీడాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు కూడా వెంటనే క్యాష్ లెస్ హెల్త్ కార్డులను జారీ చేయాలని టీయూడబ్ల్యూజే 143 దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల హెల్త్ కార్డుల సాధన కోసం చేపట్టబోయే దశల వారీ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఇందులో భాగంగా అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని దేవరకొండతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో గాంధీ విగ్రహాల ఎదుట జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ 50 పైసల పోస్ట్ కార్డుల ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి తమ విన్నపాలను పంపాలని పిలుపునిచ్చారు. ఈహెచ్‌ఎస్ కాకుండా, గతంలో ఉన్న ఈజెహెచ్‌ఎస్ స్కీమ్‌ను పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరూ తమ పేరు, పనిచేసే సంస్థ పేరు, జిల్లా వివరాలను రాసి కింది చిరునామాకు పోస్ట్ కార్డులను పంపాలని కోరారు.

**పోస్ట్ కార్డులు పంపాల్సిన చిరునామా:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)



6వ అంతస్తు,
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం,
హైదరాబాద్ – 500022.

గాంధీ జయంతి రోజున దేవరకొండ పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట నిర్వహించే పోస్ట్ కార్డు నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# బ్రిడ్జి నిర్మాణానికి సర్వే

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని గోవిందపురంలో అంబేద్కర్ కళావేదిక సెంటర్లో బ్రిడ్జి నిర్మాణానికి బుధవారం ఎన్ఎస్పి అధికారులు సర్వే చేశారు. గతంలో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి బ్రిడ్జి నిర్మాణం చేయాలని కౌన్సిలర్ ఉదయభాను ఉపేందర్ విజ్ఞప్తి చేయగా మంత్రి ఆదేశాల మేరకు బుధవారం ఎన్ఎస్పి అధికారులు సర్వే చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉదయభాను ఉపేందర్ మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సహకారంతో స్మశాన వాటికి వెళ్లే దారిలో గల బ్రిడ్జి నిర్మాణ పనులను సంబంధించి అధికారులు సర్వే చేశారని తెలిపారు. త్వరలోనే ఈ బ్రిడ్జి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సర్వేలో ఎన్ఎస్పి అధికారులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**నల్లగొండ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు ఫౌండేషన్ కోఆర్డినేటర్ చెరుకు సతీష్ తెలిపారు. గత 45 రోజులుగా నకిరేకల్ పట్టణంలో నిరుద్యోగ యువత కోసం ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అక్టోబర్ 2న కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులతో పాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు కూడా ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ఉదయం 10 గంటలకు నకిరేకల్ పట్టణంలోని అచల గురు మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించి మంచి ఉద్యోగాలు సాధించాలని సతీష్ కోరారు.

## హెచ్ సి యు విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐలెఫ్ట్ యూనిటీ ఘన విజయం దేవరకొండలో మిన్నంటిన సంబరాలు

**దేవరకొండ, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి) :**




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐలెఫ్ట్ మరియు అంబేద్కర్ వాద కూటమి చారిత్రాత్మక విజయకేతనం ఎగుర వేసింది. ఈ అఖండ విజయాన్ని పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో జాతీయ రహదారిపై బాణసంచా కాల్చి, కళాశాల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు స్వీట్లు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల హక్కుల సాధన, విద్యా రంగ పరిరక్షణ, మరియు సామాజిక న్యాయం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐలెఫ్ట్ కూటమికి విద్యార్థి లోకం అండగా నిలిచి ఈ ఘన విజయాన్ని అందించిందని ఆయన కొనియాడారు. కేవలం విద్యార్థుల గొంతుకగా నిలిచే నిజమైన విద్యార్థి సంఘాలకే క్యాంపస్ విద్యార్థులు ఎల్లప్పుడూ మద్దతు ఇస్తారని, ఈ హెచ్ సి యు ఎన్నికల ఫలితాలు అందుకు మరోసారి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రముఖ నాయకులు నేతళ్ల జైరాం, ఎ.పరమేష్, పి.రాకేష్, డి.చరణ్, ఆర్.యశ్వంత్, నందీశ్వర్, అశోక్, గాబర్సింగ్, శ్రీకాంత్, పూమియా, సిద్ధూ, హరీష్, శివ, నితిన్ తదితర విద్యార్థి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## పల్లా జంగారెడ్డి మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి) :**





దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా శ్రీనివాస్ రెడ్డి తండ్రి పల్లా జంగారెడ్డి మృతి చెందడం పట్ల దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.బుధవారం పడమటిపల్లి గ్రామంలో పల్లా జంగారెడ్డి మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగారెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో మృతుడి కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ నివాళులర్పించిన వారిలో రవీంద్ర కుమార్ వెంట పాక్స్ చైర్మన్ పల్లా ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రామస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.